డెంగ్యూపై అవగాహన కల్పించాలి

- కలెక్టర్ బీ సత్య ప్రసాద్
- వైద్యాధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం

జగిత్యాల, ఆగస్టు 20 : జిల్లాలో డెంగ్యూ కేసులు పెరుగుతున్నందున ప్రజలకు వైద్య పరీక్షలు చేస్తూ, అవగాహన కల్పించాలని కలెక్టర్ సత్యప్రసాద్ సూచించారు. ప్రాథమిక, పట్టణ ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, మున్సిపల్ కమిషనర్లతో కలెక్టర్ బీ సత్యప్రసాద్ వర్షాకాల వ్యాధులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో నమోదైన డెంగ్యూ కేసులు, తీసుకున్న చర్యలు, వ్యాధి మూలాలు, నివారణ చర్యలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో జ్వర సర్వే, టెస్టులు అధికంగా చేయడం ద్వారా తొందరగా డెంగ్యూ కేసులను గుర్తించి చికిత్సతోపాటు వ్యాధి వ్యాప్తిని కొంత వరకు అరికట్టగలమని తెలిపారు. చికున్ గున్యా కేసులు కూడా నమోదవుతున్నందున, జ్వరంతో బాధపడుతున్న వారికి డెంగ్యూ, చికున్ గున్యా, మలేరియా పరీక్షలు చేయాలని ఆదేశించారు. ప్రజల్లో దోమల నిర్మూలనపై అవగాహన కల్పిస్తూ చైతన్య పరిచాలని, వైద్యాధికారులు క్షేత్ర పర్యటనలు చేయాలని సూచించారు. మెట్‌పల్లి పట్టణంలో జ్వర కేసులు ఎక్కువ నమోదయ్యాయని, అందుకు కారణాన్ని కనుకోవాలని సూచించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గౌతంరెడ్డి, డీపీవో రఘువరన్, జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి డా సమీయుద్దీన్,

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

ప్రోగ్రాం అధికారులు డాక్టర్ శ్రీనివాస్, ఏ శ్రీనివాస్, ఎపిడెమాలజిస్ట్ వంశీ, సీహెచ్‌వో శ్రీధర్, అసిస్టంట్ మలేరియా అధికారి సత్యనారాయణ, విస్తరణాధికారి శ్రీధర్, ఆరోగ్య బోధకులు భూమేశ్వర్, శంకర్ సిబ్బంది పాల్గొన్నారు.

డబుల్ బెడ్రూం ఇండ్ల పనుల్లో వేగం పెంచాలి

మంజూరైన డబుల్ బెడ్రూం ఇండ్ల పనులను వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ సత్యప్రసాద్ ఆదేశించారు. మంగళవారం జగిత్యాల మున్సిపాలిటీ పరిధిలో 2018 నూకపల్లి గృహాలపై కలెక్టర్ సత్యప్రసాద్ సమీక్ష సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ, జగిత్యాల పట్టణానికి మంజూరైన 4,520 డబుల్ బెడ్రూం ఇండ్లను ఎంపిక చేసి అలాట్ చేశారన్నారు. మిగిలిన గృహాలను ఎంపిక చేసేందుకు మీ సేవ ద్వారా అప్లికేషన్లు స్వీకరించాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఆర్డీవో మధుసూదన్, మిషన్ భగీరథ అధికారులు, విద్యుత్ అధికారులు పాల్గొన్నారు.

అందుబాటులో ఉండి వైద్య సేవలందించాలి

డాక్టర్లు ప్రజలకు అందుబాటులో ఉండి ఇబ్బంది కలుగకుండా వైద్య సేవలందించాలని కలెక్టర్ ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో డాక్టర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జీజీహెచ్, ఎంసీహెచ్‌లో మొత్తం ఎంత మంది డాక్టర్లున్నారు, డిప్యుటేషన్‌పై ఎంత మంది ఉన్నారని అడిగి తెలుసుకున్నారు. డాక్టర్లు సెలవులో ఉన్నప్పుడు మెడికల్ కాలేజీలో ఉన్న ప్రొఫెసర్లను వారికి బదులుగా ఎలా కేటాయిస్తారంటూ కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే దవాఖానలో డాక్టర్లు లేకుండా నర్సులు ఎలా ట్రీట్‌మెంట్ ఇస్తారని అడిగారు. ముందస్తు సమాచారం ఇవ్వకుండా సెలవులో వెళ్లిన డాక్టర్ల వివరాలను అడిగి తెలుసుకున్నారు. లీవ్ అప్లికేషన్ ప్రాసెస్ గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం దవాఖానకు కావాల్సిన సదుపాయాలను గురించి అడిగి తెలుసుకున్నారు. డెలివరీ అయిన బాలింతలను వార్డుకు తీసుకువెళ్లాలంటే ర్యాంపు మాత్రమే ఉందని లిఫ్ట్ లేదని దానివల్ల ఇబ్బందులు పడుతున్నారని వైద్యులు తెలిపారు. సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి ఎండీ సమీయొద్దీన్, వైద్యాధికారులు, వైద్యులు పాల్గొన్నారు.

రైతులకు పంటలపై అవగాహన

మెట్‌పల్లి రూరల్, ఆగస్టు 20: బండలింగాపూర్ రైతువేదికలో మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులకు వరి పంటలో యాజమాన్య పద్ధతులపై అవగాహన కల్పించారు. యాజమాన్య పద్ధతులు, పంటలో వచ్చే తెగుళ్లు, సస్యరక్షణ చర్యలను శాస్త్రవేత్త డాక్టర్ సయ్యద్ భాషా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులకు వివరించారు. ఇక్కడ మెట్‌పల్లి ఏడీఏ లావణ్య, ఏఈవోలు రాజు, భూమేశ్వర్, నరేశ్, మనోజ్ఞ, రైతులు పాల్గొన్నారు.

సారంగాపూర్, ఆగస్టు 20 : సారంగాపూర్, బీర్‌పూర్ మండలాల్లోని రైతు వేదికల ఆవరణలో మంగళవారం రైతునేస్తంలో భాగంగా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులకు అవగాహన సమావేశాలు నిర్వహించారు. సమావేశాల్లో విస్తరణాధికారులు వెంకటేశ్, వినోద్, ఆదర్శ రైతులు, రైతులు పాల్గొన్నారు.

కొడిమ్యాల, ఆగస్టు 20 : పూడూర్ రైతు వేదికలో రైతు నేస్తంలో భాగంగా వరిలో చీడ పీడల నివారణపై శాస్త్రవేత్తలు వీడియో కాన్ఫరెన్స్‌లో మంగళవారం అవగాహన కల్పించారు. కంపాసాగర్ వ్యవసాయ శాస్త్రవేత్తలు వివిధ యూట్యూబ్ వీడియోలను ప్రదర్శించారు. ఇక్కడ మండల వ్యవసాయాధికారి పర్లపల్లి జ్యోతి, ఏఈవో, రైతులు పాల్గొన్నారు.

కార్యవర్గం ఎన్నిక

కమలాకర్‌రెడ్డి

కొడిమ్యాల, ఆగస్టు 20: మండల రేషన్ డీలర్ల సంఘం కార్యవర్గాన్ని మంగళవారం ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా గౌరవాధ్యక్షులుగా ఏలేటి కమలాకర్‌రెడ్డి, అధ్యక్షులుగా వెలుగందుల అంజయ్య, ఉపాధ్యక్షులుగా లంక తిరుపతి, ప్రధాన కార్యదర్శిగా వడ్లకొండ హన్మండ్లు, కోశాధికారిగా మధుపద్మజారాణిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

ఉపాధ్యాయుడికి చేయూత

రాయికల్, ఆగస్టు 20 : మూటపెల్లి గ్రామ ప్రైవేట్ ఉపాధ్యాయుడు మారంపెల్లి నర్సయ్య దయనీయ పరిస్థితికి చలించిపోయిన 2000-2001 పూర్వ విద్యార్థులు మంగళవారం ఆర్థిక సహాయం, నిత్యావసర సరుకులు అందజేశారు. ఈ సందర్భంగా రూ.20వేల విలువైన నిత్యావసర వస్తువులు, ఆర్థిక సహాయం అందించారు. ఇక్కడ విద్యార్థులు బండి దిలీప్, గుండ సురేశ్, దాసరి రాజేందర్, బట్టు భూమేశ్, మాదాసు లక్ష్మీ నరసయ్య, ముకుంద, భరత్, సర్పంచ్ బెక్కంతిరుపతి ఉన్నారు.

మంగెళ క్లస్టర్ ఏఈవోగా వినోద్

సారంగాపూర్, ఆగస్టు 20 : బీర్‌పూర్ మండలంలోని మంగెళ క్లస్టర్ వ్యవసాయ విస్తరణాధికారిగా వినోద్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు ఇక్కడ పనిచేసిన విస్తరణాధికారి సందీప్ బదిలీపై ఎండపల్లి మండలం గొడిసెలపేట క్లస్టర్‌కు వెళ్లగా అక్కడ పనిచేస్తున్న వినోద్ బీర్‌పూర్ మండలంలోని మంగెళ క్లస్టకు వచ్చారు. ఈ సందర్భంగా పలువురు వినోద్‌ను అభినందించారు.

జీరో బిల్‌కు దరఖాస్తు చేసుకోండి

సారంగాపూర్, ఆగస్టు 20 : గ్రామాల్లో రెండు వందల యూనిట్ల వరకు జీరో కరెంట్ బిల్ రానివారు ఎంపీడీవో కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని ట్రాన్స్‌కో ఏఈ సతీశ్ మంగళవారం పేర్కొన్నారు. ఎవరికైతే ప్రజాపాలన దరఖాస్తులో నాట్ అప్లయ్‌డ్ అని పడిందో వారికి తిరిగి జీరో బిల్ వచ్చేందుకు సవరణ ఆప్షన్ వచ్చిందని, మంగళవారం నుంచి దరఖాస్తులు చేసుకోవాలని పేర్కొన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ

ఇబ్రహీంపట్నం, ఆగస్టు, 20 : మండలంలోని వర్షకొండలో రాష్ట్రీయ మూల్ నివాసీ సంఘ్ 11వ రాష్ట్ర మహాసభల పోస్టర్లు, కరపత్రాలను బాంసెఫ్ రాష్ట్ర అధ్యక్షుడు బట్టి చెన్నయ్య మంగళవారం ఆవిష్కరించారు. సంగారెడ్డి జిల్లా కేంద్రంలో జరిగే మహాసభలకు జిల్లా నుంచి బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనార్టీలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని బాంసెఫ్ రాష్ట్ర అధ్యక్షుడు బట్టి చెన్నయ్య పిలుపునిచ్చారు. ఇక్కడ కోరుట్ల నియోజకవర్గ నాయకులు గుజ్జెరి ప్రకాశ్, దోమకొండ రాజన్న, బాయి లింగారెడ్డి, తిరుమలేశ్, ఖాసీం, రామదాస్, విజయ్, నర్సయ్య, వెంకటేశ్, మోహన్, ప్రశాంత్, గణేశ్, దశకుమార్, శ్రీకాంత్ తదితరులున్నారు.

సమస్యలు పరిష్కరించాలి

కోరుట్ల, ఆగస్టు 20: ఆరోగ్యశ్రీ విభాగంలో 16 ఏళ్లుగా ఔట్ సోర్సింగ్ విధానంలో విధులు నిర్వర్తిస్తున్న తమ సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ వైద్య ఆరోగ్య ఐక్య ఉద్యోగ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం కోరుట్ల ప్రభుత్వ ఏరియా దవాఖానలో విధులు నిర్వర్తిస్తున్న ఆరోగ్యశ్రీ, ఆరోగ్య మిత్రల సంఘం నాయకులు సూపరింటెండెంట్ సునీతారాణికి సమ్మె నోటీసు అందజేశారు. ఆరోగ్యశ్రీ సిబ్బంది వేతనాలను పెంచాలని, డాటా ప్రాసెసింగ్ ఆఫీసర్ క్యాడర్ కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ఇక్కడ నాయకులు శ్రీనివాస్,రాజేశ్,తదితరులున్నారు.

పెండింగ్ బిల్లులు చెల్లించాలని వినతి

కోరుట్ల, ఆగస్టు 20: పెండింగ్ బిల్లులు చెల్లించాలని మున్సిపల్ కాంట్రాక్టర్స్ సంక్షేమ సంఘం ప్రతినిధులు మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ తిరుపతికి మంగళవారం వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా పురపాలక సంఘం పరిధిలో వివిధ రకాల అభివృద్ధి పనులు చేసి సంవత్సరాలు గడుస్తున్నా ఇప్పటివరకు బిల్లులు చెల్లించలేదని తెలిపారు. ఇక్కడ సంఘం అధ్యక్షుడు పీసరి అశోక్, ప్రతినిధులు గుంటుక సురేశ్ బాబు, జిల్లా ధనుంజయ్, బొమ్మ రాజేశం, గంగాధర్, స్వామి, శంకర్ ఉన్నారు.

బీఎల్వో విధుల నుంచి మినహాయింపు ఇవ్వాలి

ఇబ్రహీంపట్నం, ఆగస్టు, 20 : బీఎల్‌వో విధుల నుంచి మినహాయించాలని తహసీల్దార్ ప్రసాద్, ఎంపీవో చంద్రశేఖర్‌కు మంగళవారం మండల పంచాయతీ కార్యదర్శులు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సంద్భంగా వారు మాట్లాడుతూ, మండలంలోని చాలా మంది పంచాయతీ కార్యదర్శులు బదిలీ కావడం కొత్తగా వచ్చిన వారికి గ్రామంలో ఓటర్లపై అవగాహన లేకపోవడం, పారిశుధ్యం, గ్రామీణ ఉపాధి హామీ పనులతో పాటు వివిధ రకాల పనులు ఉండడం తమకు బీఎల్‌వోల నుంచి మినహింపు ఇవ్వాలని తహసీల్దార్‌కు విన్నవించుకున్నారు. ఇక్కడ మండల పంచాయతీ కార్యదర్శులున్నారు.

జగిత్యాల రూరల్, ఆగస్టు20 : బీఎల్‌వో బాధ్యతలు అప్పగించవద్దని మంగళవారం మండలంలోని పంచాయతీ కార్యదర్శులు జగిత్యాల రూరల్ ఎంపీడీవోకు వినతి అందజేశారు.

ఎస్ఐకి సన్మానం

కోరుట్ల రూరల్, ఆగస్టు 20 : కోరుట్ల ఎస్ఐగా ఉద్యోగ బాధ్యతలు స్వీకరించిన ఎస్ శ్రీకాంత్‌ను మాజీ సర్పంచులు, ప్రజాప్రతినిధులు మంగళవారం శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచులు వంతడుపుల అంజయ్య, మాజీ ఉపసర్పంచ్ బద్దం తిరుపతిరెడ్డి, నాయకులు రాజనర్సయ్య, గంగారాం తదితరులున్నారు.

ఘనంగా విగ్రహ ప్రతిష్ఠాపన

కోరుట్ల, ఆగస్టు 20: పట్టణంలోని అతి పురాతనమైన శ్రీవేంకటేశ్వరాలయంలో శ్రీలక్ష్మీదేవి, విష్వక్సేన, ఆంజనేయ నూతన ఉప ఆలయాల ద్వారపాలక, రాజగోపుర శిఖర, విమాన వేంకటేశ్వరస్వామి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవాలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఆలయంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు, విగ్రహాల ఊరేగింపు, ఆలయ ప్రవేశం, పుణ్యాహవాచనం, రక్షాబంధనం తదితర పూజ కార్యక్రమాలు జరిపించారు. కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి విక్రమ్, ఆలయ ఉద్యోగులు, అర్చకులు, కాంగ్రెస్ నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

కళాశాలలో మస్కిటో డే

జగిత్యాల, ఆగస్టు 20 : ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో జంతుశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో మంగళవారం మస్కిటో డే పురస్కరించుకొని విద్యార్థినులకు మలేరియా, డెంగ్యూ, చికున్ గున్యా వ్యాధులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కల్వకుంట్ల రామకృష్ణ ప్రసంగిస్తూ పరిసరాల శుభ్రత లోపించడం వల్ల వ్యాధులు ప్రబలుతున్నాయని వివరించారు. కార్యక్రమంలో చంద్రయ్య, ప్రమోద్ కుమార్, వరప్రసాద్, వాసవి, రామచంద్రన్, సుజాత, మల్లికార్జున్, విద్యార్థులు పాల్గొన్నారు.

రేణుకా ఎల్లమ్మ ఆలయ ప్రతిష్ఠాపనోత్సవం

మెట్‌పల్లి రూరల్, ఆగస్టు 20: మండలంలోని ఆత్మకూర్ తాళ్లమండలో ఆత్మనగర్, ఆత్మకూర్ గౌడ సంఘాల ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన రేణుకా ఎల్లమ్మ ఆలయ ప్రతిష్ఠాపనోత్సవం ఘనంగా ప్రారంభమైంది. మంగళవారం ప్రధాన వీధుల గుండా విగ్రహాల ఊరేగింపు నిర్వహించారు. అనంతరం గంగా జలాలతో విగ్రహాలకు జలాధివాసం జరిపారు. మండపారాధన తదితర పూజలు చేశారు. బుధవారం ఆలయంలో విగ్రహాల ప్రతిష్ఠాపన చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఇరు గ్రామాల గౌడ సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

317 జీవో బాధిత ఉపాధ్యాయులకు న్యాయం చేయాలి

జగిత్యాల టౌన్, ఆగస్టు 20 : రాష్ట్రంలోని 317 జీవో బాధిత ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు అయిల్నేని నరేందర్‌రావు, జిల్లా అధ్యక్షుడు బోనగిరి దేవయ్య కోరారు. పట్టణంలోని వివిధ పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులతో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం సభ్యత్వ నమోదును ప్రారంభించారు. ఇక్కడ ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయుడు జయమ్మ, శ్రీలత, తదితరులున్నారు.

మేడిపల్లి, ఆగస్టు 20 : కొత్త పెన్షన్ విధానాన్ని రద్దు చేసి, పాత పెన్షన్ విధానం పునరుద్ధరించాలని తపస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బోయినపల్లి ప్రసాదరావు అన్నారు. మేడిపల్లి మండలం కోండాపూర్, కాచారం, భీమారం మండలం వెంకట్రావుపేట గ్రామాల్లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం తపస్ సభ్యత్వ నమోదు నిర్వహించారు. ఇక్కడ టీపస్ మండలాధ్యక్షుడు మల్లాల్‌రావు, నాగమల్ల రమేశ్, రాష్ట్ర బాధ్యులున్నారు.

కొడిమ్యాల, ఆగస్టు 20: ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని తపస్ రాష్ట్ర కార్యదర్శి వీరమల్ల వెంకటరమణరావు అన్నారు. మండలంలోని ఆయా ప్రభుత్వ పాఠశాలల్లో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం సభ్యత నమోదు రశీదులను అందజేశారు. ఇక్కడ ఉపాధ్యాయులున్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

మేడిపల్లి, ఆగస్టు 20 : మేడిపల్లి మండలం కట్లకుంటలో గుడిపల్లి లక్ష్మణ్‌కు రూ.60 వేలు, గడ్డం గోపాల్‌రెడ్డికి రూ.60 వేలు, గుండ సాంబయ్యకు రూ.60 వేలు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు మంగళవారం బీఆర్ఎస్ నాయకులు అందజేశారు. ఇక్కడ మాజీ ఎంపీటీసీ పన్నాల లావణ్య, రాజేశ్వర్‌రెడ్డి దంపతులు, కేడీసీసీ బ్యాంక్ డైరెక్టర్ మిట్టపెల్లి రమేశ్ రెడ్డి, మాజీ కో ఆప్షన్ సభ్యుడు షేక్ హైమద్, బీఆర్ఎస్ గ్రామాధ్యక్షుడు నూతిపెల్లి భూమయ్య, యూత్ ఉపాధ్యక్షుడు నరేందర్, నాయకులు బడాల లింబాద్రి, శ్రీరాముల సురేశ్, మేకల

కట్లకుంటలో లబ్ధిదారుకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మల్లయ్య, నూతిపెల్లి రాజు, కొల్లూరు గంగాధర్, కొత్తపల్లి రాజిరెడ్డి తదితరులున్నారు.

బదిలీ అధికారులకు సన్మానం

వెల్గటూర్, ఆగస్టు 20 : ఎండపల్లి మండలంలోని గోడిసెలపేట, కొత్తపేట క్లస్టర్‌లో విధులు నిర్వర్తించిన ఏఈవోలు అయ్యోరి వినోద్, అయ్యోరి అజయ్ బదిలీపై వెళ్తున్న క్రమంలో మంగళవారం గోడిసెలపేట, కొత్తపేట రైతు వేదికల్లో వారిని రైతులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మెతుకు స్వరూపా స్వామి, కొమ్ము రాంబాబు, జగదీశ్వర్‌రెడ్డి, రాజయ్య, గంగారెడ్డి, మాజీ ఎంపీటీసీ కవిత-దేవేందర్‌రెడ్డి,రైతులు

బదిలీపై వెళ్తున్న ఏఈవోకు అధికారులకు సన్మానిస్తున్న కొత్తపేట రైతులు

పందిల్ల రాజారెడ్డి, గోపు పోచయ్య, అరికిళ్ల మహేందర్, భాష్కర్, శంకరయ్య,రైతులున్నారు.

సీజనల్ వ్యాధులపై జాగ్రత్తలు తీసుకోవాలి

ముత్యంపేటలో డెంగ్యూ వ్యాధి ప్రభావిత ఇండ్లను పరిశీలిస్తున్న అధికారి

మల్లాపూర్, ఆగస్టు 20: గ్రామాల్లో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఎప్పటికప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా పోగ్రాం అధికారి శ్రీనివాస్ సూచించారు. మంగళవారం మండలంలోని ముత్యంపేటలో గ్రామంలో డెంగ్యూ వ్యాధి ప్రభావిత ఇండ్లను పరిశీలించారు. అనంతరం మండల కేంద్రంలో మస్కిటో డే సందర్భంగా వైద్య సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించి, మాట్లాడారు. ప్రజలు ఇండ్ల పరిసర ప్రాంతంలో నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రికార్డులను పరిశీలించారు. ఇక్కడ మండల వైద్యాధికారి వాహిణి, సీహెచ్‌వో రామ్మోహన్, హెచ్ఈవో వేణురావు, పీహెచ్ఎన్ ఇందిర, సూపర్‌వైజర్ ప్రభావతి, సిబ్బంది మహేశ్వరి,ఉమాదేవి తదితరులున్నారు.

మారుతీనగర్, ఆగస్టు 20 : సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని డాక్టర్ వాణిరెడ్డి సూచించారు. మంగళవారం మెట్‌పల్లి పట్టణంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగనిర్ధారణ కోసం వివిధ పరీక్షలకు పెద్ద సంఖ్యలో రోగులు వచ్చారు. వాతావరణ పరిస్థితిల్లో మార్పులు, నీరు కలుషితమై డయేరియా సమస్యలు వచ్చే అవకాశం ఉన్నందున నీటిని కాచి చల్లార్చుకొని తాగాలని సూచించారు. ఇక్కడ సూపర్‌వైజర్ జగన్నాథం, వైద్య సిబ్బంది శ్రీదర్, అనూరాధ, సరస్వతి, తదితరులున్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

PLOT FOR SALE

★కరీంనగర్ హైవే ఫేస్ ఫేసింగ్‌కి DTCP, ఓపెన్ ప్లాట్స్, బెంగళూరు హైవేకి, అతి దగ్గరలో అతి తక్కువ ధరలకే ప్లాట్స్ అమ్మబడును. బ్యాంక్ లోన్ Available, ఫోన్: 8885731233, 9948033142.
NT- 326217

WANTED

jobs Apply Now!

★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-325792-All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం

4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే

ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే

3+1 స్కీం కలదు

ప్రకటనల విభాగం...

GST 5% వర్తించును

Cell: 9182 777 571
9182 777 189

జేఎన్టీయూ కళాశాలలో ఓరియంటేషన్ కార్యక్రమం

కొడిమ్యాల, ఆగస్టు 20 : మండలంలోని నాచుపల్లి జేఎన్టీయూ ఇంజినీరింగ్ కళాశాలలో మంగళవారం ఓరియెంటేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాలలో మంగళవారం జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కళాశాల ప్రిన్సిపాల్ ప్రభాకర్ మొదటి సంవత్సర విద్యార్థులకు పరిచయ కార్యక్రమం నిర్వహించారు. వివిధ విభాగాల విద్యార్థులు, తల్లిదండ్రులకు కళాశాల వసతులపై వివరించారు. సాంకేతిక విద్య, వసతులు, సౌకర్యాలు, పరీక్షల నిబంధనలు, హాస్టల్ వసతి సౌకర్యాలపై వివరించారు. కార్యక్రమంలో వివిధ విభాగాధిపతులు శ్రీనివాస్, సతీశ్ కుమార్, సురేశ్ కుమార్, రాజశేఖర్‌రెడ్డి, సురేశ్ అర్జుల, దామోదర్‌రెడ్డి తదితరులున్నారు

మున్సిపల్ అధికారుల తనిఖీలు

కోరుట్ల, ఆగస్టు 20: పట్టణంలోని పలు కిరాణ షాపుల్లో మంగళవారం మున్సిపల్ అధికారులు తనిఖీలు నిర్వహించారు. ఈసందర్భంగా నిషేదిత ప్లాస్టిక్ కవర్లను స్వాధీనం చేసుకున్నారు. నిబంధనలు ఉల్లంఘించి 75 మైక్రాన్‌ల కన్న తక్కువగా ఉన్న ప్లాస్టిక్ కవర్లు విక్రయిస్తున్న వ్యాపారులకు రూ.3 వేల జరిమానా విధించారు. బహిరంగ ప్రదేశాల్లో చెత్తను పారబోస్తే రూ. 1000 జరిమానా విధిస్తామని, లైసెన్స్ పొందని దుకాణదారులు అనుమతులు తీసుకోవాలని శానీటరీ ఇన్‌స్పెక్టర్ బాలె అశోక్ సూచించారు. ఇక్కడ జూనియర్ అసిస్టెంట్ ఆకు అంజయ్య, వార్డు ఆఫీసర్ ప్రసాద్, శానిటేషన్ సిబ్బంది ఉన్నారు.

కరపత్రాల ఆవిష్కరణ

మారుతీనగర్, ఆగస్టు 20 : సాంస్కృతిక ధార్మిక రాజ్య నిర్వహణ సామర్థ్యాన్ని ప్రజలకు తెలియజేసేందుకు సెప్టెంబర్‌లో మెట్‌పల్లి సామాజిక సమరసత సమ్మేళన కార్యక్రమ కరపత్రాన్ని మంగళవారం ఆ సంఘ సభ్యులు ఆవిష్కరించారు. సమ్మేళనానికి అతిథిగా మహారాష్ట్ర మాజీ గవర్నర్ చెన్నమనేని విద్యాసాగర్‌రావు హాజరుకానున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఇక్కడ బెజ్జారపు మురళి, పోహార్ తుక్కారాం, మర్రి భాస్కర్, నాగయ్య, శ్రీనివాస్, ఆల్‌రౌండర్ గంగాధర్, లక్ష్మణ్, రాజేందర్, నర్సయ్య, గోపి, శివానంద్, దేవలింగం, చిన్నయ్య తదితరులున్నారు.

భారత్‌బంద్‌ను విజయవంతం చేయాలి

జగిత్యాల రూరల్, ఆగస్టు20 : ఎస్సీ వర్గీకణ వ్యతిరేక పోరాట సమితి ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించే భారత్‌బంద్‌ను విజయవంతం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. మంగళవారం ఎస్సీ వర్గీకణ వ్యతిరేక పోరాట సమితి నాయకులు సమావేశమై భారత్‌బంద్‌ను విజయవంతం చేయాలని కోరారు. అన్ని వర్గాల వారు సహకరించి బంద్‌ను విజయవంతం చేయాలని కోరారు.

ఘనంగా రాజీవ్‌గాంధీ జయంతి

వెల్గటూర్/మేడిపల్లి/మెట్‌పల్లి/కథలాపూర్/కొడిమ్యాల/కోరుట్ల/మలాయల, ఆగస్టు 20 : జిల్లాలో కాంగ్రెస్ నాయకులు ఊరూరా రాజీవ్ గాంధీ జయంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. వెల్గటూర్‌లో ప్రభుత్వ విఫ్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కేక్ కట్ చేసి, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. మెట్‌పల్లి మెట్‌పల్లి పట్టణంలో ఆర్టీసీ డిపో సమీపంలోని రాజీవ్‌గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

లచ్చక్కపేట బీఆర్ఎస్ గ్రామ కార్యవర్గం ఏర్పాటు

సారంగాపూర్, ఆగస్టు 20 :మండలంలోని లచ్చక్కపేట గ్రామంలో మంగళవారం గ్రామంలో బీఆర్ఎస్ గ్రామశాఖ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామశాఖాధ్యక్షులుగా అనుపురపు శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా కొనేరు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా అత్తినేని శ్రావణ్‌కుమార్, కార్యవర్గ సభ్యులుగా బాసమల్ల మల్లయ్య, నహీమ్, అనుపురం శేఖర్, అత్తినేని పరమేశ్వర్, గోపినేని బుచ్చన్న, సిద్దం శంకర్, వేముల లక్ష్మీరాజం, అట్కపురం శంకర్, అత్తినేని రాజన్న, ఆకుల రమేశ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు అనుంతుల గంగారెడ్డి, నాయకులు ఆకుల తిరుపతి, అనుపురం రాజనర్సయ్య, కొలగాని నరేశ్, తిరుపతి, వేణు, ఫకృద్దీన్ తదితరులున్నారు.

పార్కింగ్ రుసుం వసూలుపై అభ్యంతరాలు తెలుపండి

మల్యాల, ఆగస్టు 20 : కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి సన్నిధానంలో భక్తుల వాహనాలను నిలిపేందుకు చేసే పార్కింగ్ రుసుం వసూలుపై ఎవరికైనా అభ్యంతరాలుంటే లిఖితపూర్వకంగా అభ్యంతరాలను తెలుపాలని ఆలయ ఈవో రామకృష్ణారావు తెలిపారు. కొండగట్టు ఆలయానికి వచ్చే భక్తుల వాహనాలకు పార్కింగ్‌కు ఫీజులను నిర్ణయించామని, బస్సు లేదా లారీకి రూ